ప్రజాశక్తి

గురువారం 18 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మిచౌంగ్ పరిహారం ఎప్పుడు?

- సంక్రాంతి దాటిన ఊసేలేని వైనం
- గుంటూరు జిల్లాలో 73 వేల ఎకరాల్లో, పల్నాడు జిల్లాలో 14 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు నివేదికలు
- బాధితుల్లో కౌల్దార్లే అధికం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను కబళించిన మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పటి వరకు అందలేదు. డిసెంబరు 4, 5 తేదీల్లో సంభవించిన మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సంక్రాంతి కల్లా పరిహారం ఇస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినా ప్రస్తుతం ఆ ఊసే లేదు. అధికారులు ప్రతిపాదనలే గతనెల 30వ తేదీకి ప్రభుత్వానికి చేరాయి. వీటిని పరిశీలించి అధ్యయనం చేసి వ్యవసాయ శాఖ నుంచి ఆర్థిక శాఖకు నివేదికలు వెళ్లడంలోనే తీవ్ర జాప్యమైంది. ఆర్థిక శాఖ వద్ద నిధుల లేమితో రైతులకు పరిహారం అంశం ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది.

మిచౌంగ్ తుపానుకు గుంటూరు జిల్లాలో 39,870 మంది రైతులకు చెందిన 73 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. వీరిలో కౌలు రైతులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. సిసిఆర్‌సి కార్డులున్నా ఈ-క్రాప్‌లో భూయజమానుల పేర్లు నమోదు చేయడం వల్ల కొంత మంది అర్హత పొందలేదు. దీంతో కౌలు రైతులకు పంట నష్టం జరిగినా కొన్ని ప్రాంతాల్లో వారిపేర్లు కాకుండా ఈ-క్రాప్‌లో నమోదైన భూ యజమానులే పంట నష్ట పరిహారం పొందటానికి అర్హులయ్యారు.

పల్నాడు జిల్లాలో 2,896 ఎకరాల్లో మిర్చికి నష్టం వాటిల్లింది. 2595 మంది రైతులు పరిహారం పొందేందుకు అర్హులుగా ఉన్నారని ప్రతిపాదనలు పంపారు. వరి, మొక్కజొన్న, కంది, మినుము తదితర పంటలకు సంబంధించి 3033 మంది రైతులకు చెందిన 11 వేల ఎకరాల్లో పరిహారం కోసం ప్రతిపాదనలు పంపారు. పల్నాడు జిల్లాలో నవంబరు వరకు తీవ్ర వర్షాభావం వల్ల వ్యవసాయం సాఫీగా సాగలేదు. వేసిన పంటలను

2లో

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలో సమ్మె శిబిరం ప్రారంభమైన డిసెంబర్ 12 నుండి తల్లి అయిన 14వ వార్డు అంగన్వాడీ కార్యకర్త తలతోటి సాగరికతోపాటు సమ్మె శిబిరంలో పాల్గొంటున్న చిన్నారి షైనీగ్రేస్

4,5 పేజీ

సమ్మెకు సంతకాలతో సంఘీభావం

37వ రోజుకు అంగన్వాడీల సమ్మె వివిధ సంఘాల మద్దతు

పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో సుభాష్‌చంద్రబోస్ విగ్రహం ఎదుట అంగన్వాడీల నిరసన

సూపర్వైజర్ ఓవరాక్షన్ - తిప్పికొట్టిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని సమ్మె శిబిరానికి బుధవారం ఐడిసిఎస్‌కు చెందిన ఓ సూపర్ వైజర్ వచ్చి సమ్మెలో ఉన్న అంగన్వాడీలను బెదిరింపులకు పూనుకున్నారు. అంగన్వాడీలకు జారీ చేసిన నోటీసుల గడువు ముగుస్తోందని, ఇప్పటికైనా విధుల్లో చేరాలని చెప్పారు. ముందుగా లీడర్లు వచ్చి జాయిన్ అయితే మిగతావారూ వచ్చి చేరతారని చెప్పబోయారు. అయితే ప్రభుత్వం తమ

2లో

సమ్మె శిబిరం వద్ద కుర్చీలో కూర్చుని మాట్లాడుతున్న సూపర్‌వైజర్

దాడి వీడియోలిచ్చినా అరెస్టు చేయలేదెందుకు? : టిడిపి

దాడిలో గాయపడ్డ వారికి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - వినుకొండ

టిడిపి మైనారిటీ నాయకులపై హత్యాయత్నానికి పాల్పడిన వైసిపి రౌడీ మూకలను వెంటనే అరెస్టు చేయాలని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్, షఫీ, అక్బర్ బాషా, బాబావలిని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులుతో కలిసి బుధవారం పరామర్శించారు. ఈ

2లో

చంద్రబాబు పాపం పండింది

మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్కిల్ డెవలప్మెంట్ కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పును వెలవరించటం చుస్తే చట్టం ముందు దోషులు ఎవరూ తప్పించుకో లేరనే విషయం తేటతెల్లమైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్కిల్ డెవలప్మెంట్ పేరుతో సుమారు రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారని, దీనిపై ఏపీ సిఐడి పోలీసులు కేసును నమోదు చేశారని గుర్తు చేశారు. ఎన్నో కేసుల

2లో

టిడిపి అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రంగా గురజాల

త్వరలో నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో : యరపతినేని శ్రీనివాసరావు

2 లో

శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్

ఏనుగుపాలెం రోడ్, వినుకొండ 9281107993

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానము

ది.18-01-2024 గురువారం ఉ॥ 11.గం॥ 30.ని॥

ముఖ్య అతిథులు

శ్రీ ఆళ్ళ అయోధ్యరామి రెడ్డి గారు
రాజ్యసభ సభ్యులు

శ్రీ లావు శ్రీ కృష్ణదేవరాయలు గారు
నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు

శ్రీ వై.రవిశంకర్ రెడ్డి గారు I.P.S.
పల్నాడు జిల్లా ఎస్పీ

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు
వినుకొండ శాసనసభ్యులు

శ్రీ జి.వి.ఆంజనేయులు గారు
వినుకొండ మాజీ శాసనసభ్యులు

డా॥ శ్రీ మన్నె రవీంద్ర గారు
సీనియర్ కన్సల్‌టెంట్

శ్రీ కపలవాయి విజయకుమార్ గారు
ఏపి గోల్డ్, సిల్వర్, డైమండ్
బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు

శ్రీ నాగసరపు సుబ్బరాయగుప్తా గారు
నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్

ఆత్మీయులైన తామెల్లరు తప్పక విచ్చేసి
మా ఆతిథ్యము స్వీకరించ మనవి

ఆహ్వానించువారు: డా॥ గార్లపాటి కృష్ణకాంత్ డా॥ గార్లపాటి జ్ఞానేశ్వరి

అపార నైపుణ్యం, అనుభవం కలిగిన డాక్టర్ల బృందంచే అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో,
లేటెస్ట్ టెక్నాలజీతో గుండె మరియు అన్ని రకముల వ్యాధులకు

ప్రారంభోత్సవ సందర్భంగా ఫిబ్రవరి 28 వరకు కన్సల్టేషన్, ECG,
2D ECHO (గుండె స్కానింగ్) ఆంజియోగ్రాం పరీక్షలు ఉచితంగా చేయబడును

వివరాలకొరకు సంప్రదించండి ఫోన్: 9281107993 & 08646-294161

నేడు శ్రీ దత్త సూపర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-వినుకొండ

నరసరావుపేట శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వినుకొండ పట్టణం ఏనుగుపాలెం రోడ్డులో గురువారం నూతనంగా హాస్పటల్ ప్రారంభించనున్నట్లు శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గార్లపాటి కష్ణకాంత్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని హైదరాబాద్ విజయవాడ వంటి మహానగరాలలో జరిగే అత్యాధునిక కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను పల్నాడు ప్రజలకు అందుబాటు ధరలలో అందిస్తున్నామన్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి , వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ,టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, సీనియర్ వైద్యులు డాక్టర్ మన్నెం రవీంద్ర ,ఏపీ గోల్డ్, సిల్వర్, డైమండ్ బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు చెప్పారు. వినుకొండ పరిసర గ్రామాల ప్రజలు తమను ఆదరించాలని డాక్టర్ కష్ణకాంత్, డాక్టర్ జ్ఞానేశ్వరి దంపతులు పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో 'సామాజిక సంకల్పం'

ప్రజాశక్తి- గుంటూరు

సామాజిక స్వాతంత్ర్య భారత దేశంలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో, సమాన హక్కులతో సుభిక్షంగా జీవించటానికి భారత రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం జనవరి 19వ తేదీన విజయవాడలో ఆవిష్కరణ సందర్భంగా బుధవారం కలెక్టరట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో నిర్వహించిన సామాజిక సమాతా సంకల్ప జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి .రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు తో కలసి పాల్గొన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర విశేషాలతో రూపొందించిన ఫోటో ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించి, అధికారులతో కలసి ఫోటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఎస్ఆర్ శంకరన్ హాలులో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్, సంయుక్త కలెక్టర్, కమిషనర్, జిల్లా రెవెన్యూ అధికారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జీవిత విశేషాల లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. విజయవాడలో 19న ఆవిష్కరించనున్న అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం విశేషాలను సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు.సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీందర్‌రావు, లక్ష్మీకుమారి, డ్వామా పీడీ శివరామిరెడ్డి, డీఎస్ఓ కోమలి పద్మ, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె స్వాతి, డీపీఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉండవల్లి గుహల వద్ద అంధకారం

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాకలో రాత్రి వేళ అంధకారం అలుముకుంది. వీధి లైట్ల సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉండవల్లి గహలకు వెళ్లే మార్గంలో గత ఆరు నెలల నుంచి వీధి లైట్లు వెలగకపోవడంతో స్థానికులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో విన్నవించినా సిఆర్‌డిఎ పరిధిలో ఉన్నందున తమకు సంబంధం లేదంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారు. రహదారికి కొండ దగ్గరగా ఉండటంతో విష సర్పాలు, విష కీటకాలు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. సిఎం ఇంటికి దగ్గరగా ఉన్నప్పటికీ సమస్యలను పట్టించుకోవడంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలు వేయించాలని కోరుతున్నారు.

టిడిపి అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రంగా గురజాల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధికారంలోకి రాగానే జిల్లాల పునర్విభజనలో లోపాలను సరిచేస్తామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌పై తమ పార్టీ సానుకూలంగా ఉందన్నారు. నర్సరావుపేట అన్ని మండలాలకు అనువుగా లేదని, గురజాల కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కంటే అరచకమే ఎక్కువగా జరిగిందన్నారు. వైసిపి దాడుల్లో గురజాల నియోజకవర్గంలో 11 మంది టిడిపి కార్యకర్తలను హత్య చేశారని, వందలాది మంది గాయపడ్డారని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ యధేశ్ఛగా జరుగుతోందన్నారు. అక్రమ మైనింగ్ వల్ల 8 మంది పిల్లలను చనిపోయారని చెప్పారు. పోలీసు వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని వైసిపి నాయకులు రెచ్చిపోతున్నారని, రెండునెలల తరువాత వారి పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని అన్నారు. టిడిపి నాయకులపై అనేక తప్పుడు కేసులు పెట్టారన్నారు. సజ్జల భార్గవ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కుటుంబ సభ్యులపై అసభ్య

త్వరలో నియోజకరవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో : యరపతినేని శ్రీనివాసరావు

పదజాలంతో పోస్టింగ్‌లు పెడుతున్నారని అన్నారు. ఈసారి ఎన్నికల్లో వైసిపికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల నుంచి తగిన గుణపాఠం వస్తుందన్నారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి అన్నితరగతుల ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. వైసిపి నుంచి టిక్కెట్లు రాని ఎమ్మెల్యేలకు సిఎం జగన్‌నుంచి కనీస భరోసా ఉండటం లేదని, వాస్తవ పరిస్థితులు వైసిపి నేతలకు ఇప్పటికే అర్థమయ్యాయని అన్నారు. తాను టిడిపిలో మూలస్తంభం లాంటి వాడినని, వైసిపిలో చేరినట్టు ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. త్వరలో గురజాల నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించి విడుదల చేస్తామని చెప్పారు.

మిచౌంగ్ పరిహారం ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు.

పల్నాడు జిల్లాలో నిర్ధేశిత విస్తీర్ణం కంటే దాదాపు లక్షన్నర ఎకరాల్లో పంటలేమీ వేయలేదు. జూన్, జులైలో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడం వల్ల సాగులో తీవ్ర జాప్యమైంది. నాగార్జున్ సాగర్ జలాశయం నుంచి నీరు రాకపోవడంతో వరి సాగు గణనీయంగా తగ్గింది. బోర్ల కింద మాత్రమే రైతులు సాగు చేశారు. కాల్వలకు కేవలం ఆరుతడి పంటలకు మాత్రమే నీరిచ్చారు. దీంతో పల్నాడు జిల్లాలో వరి సాగు తగ్గగా పత్తి, మిర్చి కూడా పూర్తిస్థాయిలో సాగవ్వలేదు.

మిచౌంగ్ తుపానుకు పల్నాడు జిల్లాలో వరి, మిర్చి, పత్తి, శనగ, ఇతర అపరాల పంటలకు నష్టం వాటిల్లినా అధికారులు అన్నిరకాల పంటలు కలిపి 14 వేల ఎకరాల్లోనే నష్టం జరిగినట్లు నివేదించారు. గుంటూరు జిల్లాలో వరి, మిర్చి, పత్తి పంటలు సాగు దాదాపు 80 శాతం జరిగింది. అయితే అధికారులు కేవలం 73 వేల ఎకరాల్లోనే నష్టం జరిగినట్టు నిర్ధారించారు. దీంతోరబీ సాగు కూడా అసంపూర్తిగానే ఉంది. మొక్కజొన్న, జొన్న పంటలను కాకుండా కేవలం మినుము,పెసర మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు అధికారులు సూచించారు. అయినా రైతులు రబీ సాగుపై ఆసక్తి చూపలేదు. తుపాను వల్ల రైతులకు రబీ పంటలుగా వేసిన పంటలకే ఆపార నష్టం జరగడం, పంట ప్రాథమిక దశలో పరిహారం రాదని అధికారులు తేల్చడంతో తిరిగి మరోసారి సాగుకు రైతులు సుముఖత చూపలేదు.

సూపర్వైజర్ ఓవరాక్షన్ - తిప్పికొట్టిన అంగన్వాడీలు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్లను అంగీకరించే వరకూ సమ్మెలోనే ఉంటామని, ప్రధాన నాయకత్వం చెప్పే వరకూ విధుల్లో చేరబోమని అక్కడున్న అంగన్వాడీ కార్యకర్తలు చెప్పారు.

దీనిపై సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ సూపర్‌వైజర్ల తీరు ఏమీ బాగోలేదని, తరచూ ఎవరో ఒకరు శిబిరం వైపు వచ్చి సమ్మె విచ్ఛిన్నానికి యత్నిస్తున్నారని మండిపడ్డారు. నాయకులు లేని సమయంలో శిబిరాలకు వచ్చి అంగన్వాడీలను భయపెడుతున్నారని, తప్పుడు వార్తలను చెబుతూ మనుసు మార్చుబూనుకుంటున్నారని మండిపడ్డారు. కొన్ని సెంటర్ల వారు విధుల్లో చేరినట్లు తప్పుడు సమాచారం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. విజయవాడలో నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయని, తాడోపేడో తేల్చుకునే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

దాడి వీడియోలిచ్చినా అరెస్టు చేయలేదెందుకు? : టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా వారు మాట్లాడుతూ దాడులు చేయించడం ద్వారా నాయకులను లొంగదీసుకోవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు భావిస్తున్నారని, అయితే ఈ దౌర్జన్యాలకు టిడిపి శ్రేణులు భయపడబోమని చెప్పారు. దుర్మార్గాలకు కాలమే సమాధానమిస్తుందన్నారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దాడి చేస్తుండగా తీసిన వీడియోలను జిల్లా ఎస్పీ, డీఎస్పీలకు పంపించామని, అయినా ఇప్పటి వరకూ ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దుర్మార్గాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆయనకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. పరామర్శించిన వారిలో జరీనా బేగం, సౌధాగర్ జానీబాష, పి.అయుబ్ ఖాన్, ఎల్.వెంకట్రావు, ఎం.శివప్రసాదరావు, పివి.సురేష్‌బాబు, వి.పేరయ్య, ఆర్.వీరాంజనేయరెడ్డి, కరిముల్లా, పి.పూర్ణచంద్రరావు, ఎం.మురళీకృష్ణ యాదవ్, జె.గోవింద నాయక్, ఎం.ఆంజనేయులు ఉన్నారు.

చంద్రబాబు పాపం పండింది

(మొదటి పేజీ తరువాయి)

నుండి చాకచక్యంగా తప్పించుకున్న బాబు నేడు సుప్రీం కోర్ట్ ద్విసభ్య ధర్మాసనం న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పుతో బాబు తప్పించుకోలేక పోయారని అన్నారు. ఇద్దరు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినా ఆయన రిమాండ్ రిపోర్ట్, కేసులను సమర్థించారని, దీంతో బాబు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లు అయ్యిందని ఎద్దేవ చేశారు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను కోర్ట్ తిరస్కరించడం టిడిపి శ్రేణులకు చెంపపెట్టన్నారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి, పేరుమోసిన లాయర్లు పెట్టి స్కిల్ స్కామ్ కేసునుండి తప్పించుకోవాలని ప్రయత్నించినా చట్టం నుండి చంద్రబాబబు తప్పించుకో లేకపోయారని అన్నారు. బాబు ఒక మోసగాడని, ఇప్పటికే అతని పాపం పండిందని విమర్శించారు. ఇంత జరిగినా బాబు దత్తపుత్రుడైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నోరు మేడపాకపోవటంలో అంతర్య ఏమిటని ప్రశ్నించారు. చట్టం ముందు పేదవాడైనా, కోటీశ్వరుడైనా ఒక్కటే నేడు సుప్రీం బెంచ్ ఇచ్చిన తీర్పుతో మరోసారి స్పష్టమైందని చెప్పారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టాల్సిన అవసరం సిఎం జగన్‌కు గాని, ప్రభుత్వానికి గానీ లేదన్నారు. చంద్రబాబు చేసిన నేరాలకు సంబంధించిన అన్ని సాక్ష్యాలనూ పోలీసులు పక్కాగా సేకరించారని, తప్పు చేసి తప్పించుకోవాలని చుస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదుని అన్నారు. చంద్రబాబు అన్ని పార్టీలనూ వెంటబెట్టుకుంటారని, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జు లను నియమించే స్థాయి ఆయనకుందని అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు ఎవరితో కలసి వస్తారో రావాలని, ముందు కుప్పంలో గెలిచి రావాలని సవాలు విసిరారు. కేసులో క్వాష్ కాదని, ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబును క్వాష్ చేస్తారని ఎద్దేవ చేశారు. విజయవాడలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 206 అడుగుల భారీ విగ్రహావిష్కరణకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. మంత్రివెంట యార్డు చైర్మన్ పి.బాబురావు, సాంబశివరావు, నాగూర్ మీరాన్, సహారా మౌలాలి, ఎ.శివప్రసాద్, వెలుగురి శరత్‌బాబు ఉన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీల విజేత బెంగళూరు

రెండు మూడు స్థానాల్లో హర్యాన, ముప్పాళ్ల జట్లు

ప్రజాశక్తి-ఈపూరు

రైతు మిత్ర ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని 32 వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు గ్రామస్తులు నిర్వహించటం వారి ఐక్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. చివరి రోజు హోరాహోరీగా సాగిన కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తిలకించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కబడ్డీ పోటీలలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిఎంటిసి జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 2.5 లక్షల నగదు బహుమతిని కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో హర్యానా వర్సిటీ జట్టు రూ. 1.5 లక్షల నగదు బహుమతి తృతీయ స్థానంలో మనీష్ ఫ్రెండ్ సర్కిల్ ముప్పాళ్ళ జట్టు లక్ష రూపాయల నగదు బహుమతిని చేసుకున్నారు. విజేతలుగా నిలిచిన కబడ్డీ జట్లకు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వ్యాపారవేత్త బొల్లా రమేష్ నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో మొత్తం 25 చెట్లు పాల్గొనగా ఏడు లక్షల నగదు బహుతులను క్రీడాకారులకు అందజేసినట్లు పోటీల నిర్వాహకులు సూరే కోటేశ్వరరావు, తల్లపనేని రామారావు, శ్రీనివాసరెడ్డి, సూరే బ్రహ్మయ్య తెలిపారు.

ట్రోఫీని బిఎంటిసి బెంగళూరు జట్టుకు అందిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

పేరుమార్పు

నేను లతా సంతోషి వెచ్చా, W/o షేక్ హుస్సేన్ జాని, నివాసం : డోర్ నెం. 32-140/1, సుభాని నగర్, లైన్-2, మసీదు దగ్గర, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా. నా యొక్క పూర్వపుపేరు **లతా సంతోషి వెచ్చా**, ఇప్పుడు వివాహం అనంతరం నా పేరును **షేక్ లతీఫా (SHEIK LATHIFA)** W/o షేక్ హుస్సేన్ జాని **(SHEIK HUSSEN JOHNY)** గా మార్చుకోవడం జరిగినది. నేటి నుండి నాపేరును **షేక్ లతీఫా (SHEIK LATHIFA)** గా పిలవబడును. ఆధార్‌లో పేరు సవరణ కొరకు, మరియు భవిష్యత్ సవరణల కొరకు.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.ఎస్. నెం. 44/2023.

షేక్ నాగూర్ ..... వాది
మరియు
1) పఠాన్ రహమత్ బి & వగైరాలు ...ప్రతివాదులు
To,
D10) వీరిశెట్టి నాగేశ్వరరావు S/o యోగి రాములు (లేట్) హెచ్.పి గ్యాస్ పక్కన కారంపూడి రోడ్డు, వినుకొండ పట్టణం.

పై నెం. దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు దావా నోటీసులు పంపిననూ దావా విషయం తెలిసి కూడా దావా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది.22-01-2024 న ఉదయం 10:30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
ఎ.అజయ్ బాబు,
వాది తరపు న్యాయవాది, వినుకొండ.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 325 / 2022 in O.S. No. 839 / 2021
Between:
గోళ్ళ మాల కొండయ్య ...డి. హెచ్. ఆర్
మరియు
శ్రీమతి షేక్. రహీమూన్ ...జె.డి.ఆర్.

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలంవేయుటకు శ్రీ కోర్టువారు **ది.02-02-2024**కి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గొన దలచినవారు ఆరోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టు వారి షరతులకు లోబడి పాటజరుగును.

Schedule: Guntur Dt., Narasaraopet Revenue. Division, Phirangipuram Sub-Dt., Medikonduru(Md), Velavarthipadu(V&Panchayat), Velavarthipadu(V) D.No.43-A/1A in an extent of 0-92cebts which is eastern side of total extent of Ac.2.35 cents is divided into Plots and I am entitled for Plot No's 14 to 27 which are in an extent of 1454-42 Sq.Yards in which plot No. 25 in an extent of 102Sq. Yds. of vacant site is being bounded by: **East:** Property belongs to Sk.Shammi & Others 23Ft., **South:** Plot No.26, 40Ft., **West:** 40Ft width Road, 23 Ft., **North:** Plot No.24, 40Ft. Within these boundaries an extent of 102Sq. Yds. or 85.28Sq. Mts.of Vacant Site.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి. హెచ్. ఆర్ విలువ రూ. 1,20,000/-
అమీనా విలువ రూ. 2,25,000/-
వేలం వాయిదా ది. 02-02-2024
ఫర్దర్ హియరింగ్ ది. 09-02-2024.
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు ఏమియు లేవు.

కె.వి.కె సురేష్, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9849017544

ట్రాక్టర్ డ్రైవర్ కు 6 నెలలు జైలు

ప్రజాశక్తి-అమరావతి: ఉంగుటూరు నుండి నెమలికల్లు వెళ్లే రోడ్డులో ఏపీ26టీఈ 6974 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ బుల్ల అనిల్ బాబు తండ్రి వెంకటేశ్వర్లు ట్రాక్టర్ ను, అతివేగంగా, అజ్రాగత్తగా నడపడం వలన డాక్టర్ పై ఉన్నటువంటి వేమూరి మహేష్ తండ్రి వెంకయ్య అను వ్యక్తి ట్రాక్టర్ కింద పడి మతి చెందాడు. మతుని తండ్రి ఫిర్యాదు మేరకు అమరావతి ఎస్సై నరసింహారావు కేసు నమోదు చేసి సత్తనపల్లి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చార్జి దాఖలు చేశారు. సదర్ కేసు విచారణ చేయగా న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ ట్రాక్టర్ను అతివేగంగా అజ్రాకతగా రావడం వలన 6 నెలలు జైలు శిక్ష, ఐదు వేలు జరిమానా విధించబడింది. సదరు కేసులో ఏపీపీగా ప్రసాద్ నాయక్ ఉన్నారు.

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 102/2006

బిట్వీన్ :
బొద్దులూరి రాజ్యలక్ష్మి ....వాది
మరియు
1) నన్నపనేని విష్ణు మల్లేశ్వరరావు (డైడ్) & వగైరాలు ... ప్రతివాదులు
టు :
డి-3) శ్రీ నన్నపనేని లక్ష్మీసుజాత, భర్త: లేటు విష్ణు మల్లేశ్వరరావు, సాకిన్ : నాయుడుపేట, తెనాలి, గుంటూరుజిల్లా.

నోటీసు

పై నెంబరు గల దావాలో వాది, ప్రతివాదులపై దావా పరిహారములు కోరుచూ దావా దాఖలు చేయగా సదరు దావాలో 1వ ప్రతివాది చనిపోయినందున, ఆయన తాలూకు 3 మరియు 4వ ప్రతివాదులు గల వారిని పార్టీలుగా చేర్చమని పిటీషను దాఖలు చేయగా వాది 3వ ప్రతివాదికి గాను అనేక పర్యాయములు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ, మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాదిపై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ / పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది. 23-01-2024 వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో శ్రీ కోర్టువారు పరోక్షంలో తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 23-1-2024
ఎ.ఆర్.కె.యస్.టి.సాయి,
అడ్వకేట్, పొన్నూరు.
సెల్ : 98496 57005

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: NARASARAOPET
INSOLVENCY PETITION NO. 76 OF 2023

Between:
Jada Giridhar ....Petitioner
And
Nadendla Rangarao and others ... Respondents

1) Nadendla Rangarao son of Rama Mohana Rao, aged 42 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
2) Lingisetty Padma wife of Venkatrao, aged about 55 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
3) Panidem Masthanrao son of Sankararao, aged 50 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal and JCJC.
4) Makkena Nagendram wife of Ramarao, aged 55 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
5) Madamanchi Sai son of Venkateswarlu, aged about 27 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
6) Chennamsetty Narasimharao, son of Subbarao, aged 70 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
7) Koritala Prasad, son of Venkatrao, aged about 35 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
8) Vellanki Suresh, son of Ramarao, aged 32 years, Indralok Apartment, Flat No.102, Kotappakonda road, Narasaraopet town, Mandal and JCJC.
9) Muraboina Sambasivarao, son of Narendra, aged 60 years, Indralok Apartment, Flat No.202, Kotappakonda road, Narasaraopet town, Mandal and JCJC.
10) Vellaturi Lakshmi Narayana, son of Koteswara Rao, aged 60 years, Indralok Apartment, Flat No.203, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
11) Modula Naga Yeswanth, son of Murali, aged about 23 years, Indralok Apartment, Flat 23Ft., Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
12) Gujjerlapudi Krupa, son of Augustine (head constable), aged 48years, Indralok Apartment, Flat No.302, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
13) Buraga Venkata Swamy, son of Sambasivarao, aged about 60 years, Indralok Apartment, Flat No.304, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
14) Mallela Nagalakshmi: wife of wife of Venkataiah Door No.2-35, Cheekati Colony, Kotappakonda road, Narasaraopet town, Mandal & JCJC.
15) Shaik Adam Shafi, son of Subhani, aged about 42 years, Masjid lane, Pedda Cheruvu, Indira Gandhi Statue, Narasaraopet town, Mandal & JCJC.
16) Ragamalla Kotaiah, son of Audaiah, aged 42 years, Door No.4-32, Three well centre, Sisumandir Road, Narasaraopet town, Mandal and JCJC.
17) Shaik Jani, son of Rasheed, aged 52 years, beside SBI ATM lane, Buranpet bye-pass road, Narasaraopet town, Mandal and JCJC.
18) Munaga Sreenu, son of Apparao, aged about 42 years, Real estate business, Door No.1-151, Main Road, employee in Cherukuri Hospital, near HP Petrol Bunk, Ravipadu village, Narasaraopet Mandal and JCJC.
19) Pullala Naveen, son of Ravi, aged 28 years, lla Bazaar, Kota Centre, Narasaraopet town, Mandal and JCJC.
20) Potra Amaresh, son of Raveendra, aged 29 years, lla Bazaar, Kota Centre, Narasaraopet town, Mandal and JCJC.
21) Muvvala Vinod, son of Ramanjaneyulu, aged 35 years, lla Bazaar, Kota Centre, Narasaraopet town, Mandal and JCJC.
22) Ravvala Murali Krishna, son of Ramana, aged 40 years, Arch Lane, Vaddera Bazaar, Palnadu Road, Narasaraopet town, Mandal and JCJC.
23) Polam Sreedevi, wife of Anand (Army), aged 35 years, Sisumandir Road, near church, Narasaraopet town, Mandal and JCJC.
24) Yennam Srinivasa Reddy, son of Yellareddy, aged 50 years, behind RTC, Sathish Road, Prakash Nagar, Narasaraopet town, Mandal and JCJC.
25) Jaggtala Kali Prasad, son of Vara Prasad, aged 35 years, New Anjaneya Flex Printing, beside Siri Dental, Palnadu Road, Narasaraopet town, Mandal and JCJC.
26) Ankireddy Vema Reddy son of Chandrasekhara Reddy, aged 35 years, Door No.12-1-2, near Rickshaw Centre, Prakash Nagar, Narasaraopet town, Mandal and JCJC.
27) Lingala Siva Kumari, wife of Yellarao, House wife, aged 52 years, Door No.11-14-21, Ramireddypet, Narasaraopet town, Mandal and JCJC.
28) Ragula Siva Sambaiah Chari, son of Ramana Chari, aged about 32 years, Palnadu Bus stand, Narasaraopet town, Mandal and JCJC.
29) Pulakaluri Anil Kumar, son of Prasad, aged 35 years, Door No.11-38-25, Ramireddypet, Old Samithi Office, Narasaraopet town, Mandal and JCJC.
30) Male Siva Naga Kumari, wife of Sambasiva Rao, Hindu, aged 55 years, Peda Cheruvu, near Indira Gandhi Statue, Narasaroapet town, Mandal and JCJC.
31) Bandaru Ramana, wife of Haranadharao House wife, aged about 42 years, Peda Cheruvu, near Indira Gandhi Statue, Narasaroapet town, Mandal and JCJC.
32) Kanakala Venkateswara Rao, son of Prakash Rao, aged 45 years, AE, Sub Engineer, Power Grid, Narasaroapet town, Mandal and JCJC.
33) Yennam Bullreddy, son of Ramireddy, aged 35 years, lla Bazaar, Narasaroapet town, Mandal and JCJC.
34) Yerramsetty Sandeep, son of Bhujangarao, aged 28 years, software, Prakash Nagar, near Zenda Chettu, Narasaroapet town, Mandal and JCJC.
35) Uppe Subbarao, son of Anantha Ramaiah, aged 52 years, chit and finance business, Pathuru, Door No.5-31, Narasaroapet town, Mandal and JCJC.
36) Dandu Rami Reddy son of Suri Reddy, aged about 52 years, Door No.5-31, Pathuru, Narasaroapet town, Mandal and JCJC.
37) Shaik Gouse, son of Mastan Vali, aged 30 years, near Zenda Chettu, lla bazaar, Narasaroapet town, Mandal and JCJC.
38) Shaik Rahim son of Sattar, aged 30 years,lla Bazaar, Narasaroapet town, Mandal and JCJC.
39) Puli Siva Reddy, son of Venkata Reddy, aged 30 years, Door No.5-21, Pathuru, Narasaroapet town, Mandal and JCJC.
40) Rangavajjula Phaneendra, son of Srinivasa Sastry, aged about 28 years, Indralok Apartment, Flat No.307, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC
41) Shaik Tahera, wife of Vali, aged 49 years, Yenugula Bazaar, Narasaroapet town, Mandal and JCJC.
42) Aravapalli Jhansi, wife of Siva, aged 40 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
43) Guntupalli Lakshmi Narayana, son of Sambaiah, Hindu, aged 54 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
44) Challa Ratna, wife of Subbarao, aged 35 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
45) Motupalli Madhu, son of Seetharamaiah, aged 45 years, Door No.15-11, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
46) Meesam Venkatrao, son of Madhusudan, aged 72 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
47) Gogula Satyanarayana son of Sathish, aged 48 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
48) Tirumalasetty Srinivasarao, son of Prakash Rao, aged 60 years, Amaravati Homes, Srinivasa Nagar, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC
49) Burela Masthanamma @ Mahi, wife of Raghavarao, 2nd lane, NGO colony, Narasaroapet town and Mandal and JCJC.
50) Koneru Rama Krishna, son of Suresh, aged 30 years, Rickshaw Centre, Prakash Nagar, beside rasool tea stall, Narasaroapet town, Mandal and JCJC.
51) Ravuri Bala Kotaiah, son of Apparao, aged 48 years, Door No.5-25, Pathuru, Narasaroapet town, Mandal and JCJC.
52) Udatha Vaasu son of Veeraiah, aged 38 years, Arundelpet, near Angel Talkies, Door No.11-32, Narasaroapet town, Mandal and JCJC.
53) Kolatam Abhimanyudu, son of Lakshmana Rao, aged 48 years, behind NTR Statue, Ravipadu village, Narasaroapet Mandal and JCJC.
54) Adapala Sivaji, son of Veeera Raghavaiah, aged 38 years, Indralok Apartment, Flat No.402, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.
55) Irri Prabhakar son of Seshachalam, aged 60 years, Indralok Apartment, Flat No.501, Kotappakonda road, Narasaroapet town, Mandal and JCJC.

సదరు పై నెం. ఐపి లోని పిటిషనర్ తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని పైన తెలిపిన రెస్పాండెంట్స్ పై ఐ.పి దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్ పైన ఉదహరించిన రెస్పాండెంట్లు 1 నుండి 55 వరకు కాకుండా ఇంకను ఎవరికైనా బాకీ ఉన్న యెడల మీరు స్వయంగా కానీ లాయర్ గారి ద్వారా కానీ ది. 22-01-2024 న ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం వాయిదా ది. 22-01-2024.

ఇట్లు.
డి.మల్లారెడ్డి, డి.చిన్నపరెడ్డి, ఎస్.కె.మీరావలి,
జి.ప్రశాంత్ కుమార్, ఎస్.వై.హనుమాన్ సాయి,
పిటిషనర్ తరపు న్యాయవాదులు నరసరావుపేట.

ఎస్పీని కలిసిన సిఐ, ఎస్ఐలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని డిటిసి సిఐ యు.శోభన్‌బాబు బుధ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. నరసరావుపేట ట్రాఫిక్ సిఐగా పనిచేసిన శోభన్‌బాబు ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా డిటిసి సిఐ గా బదిలీ అయ్యారు.

ఎస్పీకి మొక్కను ఇస్తున్న సిఐ

రెంటచింతల ఎస్సై ఎన్‌వి. నారాయణరెడ్డి, నాగా ర్జునసాగర్ ఎస్సై డివి కొండారెడ్డి ఎస్పీని కలవగా అం దరూ సమ ర్థవంతంగా విధులు నిర్వ హించాలని, ప్రజల రక్షణ, భద్రత కోసం, శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడాలని ఎస్పీ సూచించారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-తెనాలి

బస్సు,ఆటో ఢీకొన్న ఘటనలో వృద్ధురాలు మృతిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి తెనాలి వైపు వస్తున్న ట్రావెల్స్ బస్సు, నందివెలుగు వైపు వెళుతున్న ఆటో నందివెలుగు జంక్షన్లో ఢీకొన్నాయి. ఈ ఘటనలో రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన గుంటూరు వెంకాయమ్మ(68) గాయపడింది. ఆమెను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ కూడా గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి

అనధికారంగంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ ఒన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక మార్కెట్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తి వద్ద తనిఖీ చేశారు. అతని వద్ద మద్యం క్వార్టర్ బాటిల్స్ 10 దొరికాయి. అతను అత్తోటకు చెందిన జి కోటేశ్వరరావు అని, అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దహనం చేసిన వాహనాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ద్విచక్ర వాహనానికి నిప్పంటించిన దుండగులు

ప్రజాశక్తి-నాదెండ్ల

ద్విచక్ర వాహనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటనలో ఆ వాహన పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన నాదెండ్ల మండలం సాతులూరులో జరిగింది. గ్రామ తెలుగు యువత నాయకులు నర్నె వీర హనుమా మోటార్ సైకిల్ ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని యువకులు దహనం చేశారు. ఈ విషయం తెలుసుకున్న నాదెండ్ల మండల టిడిపి మండల అధ్యక్షులు బండారుపల్లి సత్య న్నారాయణ, గ్రామ నాయకులు ఐనవోలు రాధా కృష్ణమూర్తి , బీసీ నాయకులు చిన్నకేశవులు కుంచాల, కమ్మ చిన్న శ్రీనివాసరావు,ఊసర్పంచ్ నర్నె కోటయ్య స్వామి, మాజీ ఎంపీటీసీ నందిగం శివయ్య తదితరులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

మంత్రి అంబటికి వ్యతిరేకంగా సమావేశమైన అసమ్మతి నేతలు

'అంబటి రాంబాబుకు సీటివ్వొద్దు'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మంత్రి అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా అసమ్మతి నేతలు గళం విప్పారు. మంత్రి అంబటి రాంబాబుకు సీటు ఇవ్వొద్దంటూ ఇటీవల అసమ్మతి నేతలు విజయసాయిరెడ్డిని కలిశారు. అంబటి రాంబాబు వ్యవహారశైలిపై కొంతకాలంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర వైసిపి నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో అసమ్మతి నాయకులు గళం విప్పారు. నియోజకవర్గంలోని అసమ్మతి నేతలందరూ ఒకటయ్యారు. రెండు రోజుల క్రితం ముప్పాళ్ళ, గండ్లూరు, రాజుపాలెం మండలం కోటనెమలిపూరిలో అసమ్మతి నేతలు సమావేశమయ్యారు. రాంబాబుకు సత్తెనపల్లి అసెంబ్లీ సీటు ఇవ్వదని అధిస్టానాన్ని కోరారు. స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి ఇంట్లో అసమ్మతి నాయకులు సమావేశమయ్యారు. మంత్రి అంబటికి తప్పా ఎవరికిచ్చినా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం రెడ్డి సామాజిక తరగతికి చెందిన నాయకులు సమావేశమైనట్లు తెలిసింది.

వైసిపి కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి నాయకుడు పిఎస్ ఖాన్ లక్ష్యంగా టిడిపికి చెందిన వారు దాడికి పాల్పడ్డారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు. పట్టణంలోని పెద్ద మసీదు వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఘర్షణలో వైసిపికి చెందిన సయ్యద్ ఆఫీజ్ గాయపడి స్థానిక ప్రభుత్వాత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ స్వార్థం కోసం జీవీ ఆంజనేయులు గొడవలు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. పిఎస్ ఖాన్ జోలికి గాని, వైసిపి కార్యకర్తల జోలికి గాని వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైసిపి కార్యకర్తలు సమన్వయంతో ఉండాలని కోరారు.

22న ఓటర్ల తుది జాబితా : డిఆర్ఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఓటర్ల తుదిజాబితాను ఈనెల 22న రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేస్తుందని డిఆర్ఒ వినాయకం తెలిపారు. నరసరావుపేట కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలతో బుధవారం సమావేశమయ్యారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఎన్నికల సంఘానికి పంపిన ఓటర్ల జాబితా వివరాలను, జాబితాను పార్టీలకు అందించారు. డిసెంబర్ 12 నాటికి ఫ్రిజ్ చేసిన ఓటర్ల వివరాలను వివరించారు.

సమ్మెకు సంతకాలతో సంఘీభావం

37వ రోజుకు అంగన్వాడీల సమ్మె
వివిధ సంఘాల మద్దతు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతిపక్ష నేత హోదాలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ - హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 37వ రోజుకు చేరింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం స్టేషన్‌రోడ్డులోని గాంధీపార్క్ వద్ద ధర్నాచౌక్‌లో సమ్మె శిబిరాన్ని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకులు ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీసెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా మార్చాలనే డిమాండ్లు చాలా న్యాయమైనవని చెప్పారు. వీటి సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె చారిత్రాత్మకమైందని, పండగ రోజుల్లో సైతం వారు పోరాడుతున్నా ప్రభుత్వం మాత్రం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. సమ్మెకు సంఘీభావంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా కోశాధికారి గుమ్మడి రాఘవయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, హక్కులపై ఎస్మా చట్ట ప్రయోగం సరికాదని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పనులు మాని సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి యత్నిస్తోందని, అధికారులతో బెదిరింపులు, షోకాజు నోటీసులు జారీ ఇందులో భాగమని మండిపడ్డారు. వీటన్నింటికీ అంగన్వాడీలు వెరవబోరని, ప్రభుత్వం దిగొచ్చే వరకూ సమ్మె కొనసాగిస్తారని స్పష్టం చేశారు. అంగన్వాడీల పోరాటంలో అధికారులు, లబ్ధిదార్లు, ప్రజలు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.నిర్మల, శోభారాణి, డి.మాధవి, సాయి, బివి రమణ, బి.పిచ్చమ్మ, బి.కౌసల్య, పి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద సమ్మె శిబిరం కొనసాగుతోంది. ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద అంగన్వాడీలు నిరసన తెలిపారు. అనంతరం సమ్మె శిబిరంలో దీక్షలు చేశారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు ఎం.విల్సన్, అంగన్వాడి యూనియన్ సెక్టార్ అధ్యక్షులు జి.సావిత్రి, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

సురేష్ మహల్ రోడ్డులోని సమ్మె శిబిరం కొనసాగుతోంది. 'జగనన్న నీ మూర్ఖత్వానికి ఓ దండం' అంటూ అంగన్వాడీలు ఒంటికాలుపై నిలబడి కొందరు, దండాలు పెడుతూ మరికొందరు నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా ట్రెజరర్ ఎఎల్.ప్రసన్న మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు మూసేసి ఉండడం వల్ల సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారనే విషయం ప్రభుత్వం గుర్తించాలన్నారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపి తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లేవారని, ఇప్పుడు వారు పనులకు వెళ్లలేని కారణంగా ఆదాయాలు కోల్పోతున్నారని చెప్పారు. మరోవైపు పోషకాహారమూ అందడం లేదని, సత్వరమే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించడం ద్వారా సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివరామకృష్ణ, ఎఐటియుసి నాయకులు మారుతి వరప్రసాద్, యు.రాము, బి.శ్రీను, ఎ.ఆంజనేయులు జి.పద్మ, బి.శ్రీదేవి, నిర్మల, సిహెచ్ గాయత్రి పి.భూమా, పి.ఉమాశంకరి, హరిత, రాజకుమారి, నాగజ్యోతి, కృష్ణకుమారి, డి.బీబులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సమ్మె శిబిరాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు సందర్శించి మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వం భయపడుతోందని, ఎస్మా చట్ట ప్రయోగం, నోటీసుల జారీ ఇందుకు ఉదాహరణని అన్నారు. నాయకులు నూర్‌బాషా సైదులు, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జి.సుజాత, అహల్య, నాయకులు ధనలక్ష్మి, చాముండేశ్వరి, దుర్గాభవాని, పద్మ, ముప్పాళ్ల, రాజుపాలెం, సత్తెనపల్లి పట్టణ, సత్తెనపల్లి రూరల్ అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

సమ్మె శిబిరం వద్ద 'జగనన్నకు కోటి సంతకాలతో చెబుదాం' పేరుతో సంతకాల సేకరణ ప్రారంభించారు. జయలక్ష్మి , మెరీనా, నాగమల్లేశ్వరి, సైదాబాయి, ఆశాబేగం, ధనలక్ష్మి, వెంకట్రావమ్మ, పుష్పలత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సమ్మె శిబిరం కొనసాగుతోంది. శిబిరంలో దీక్షలు చేపట్టారు. యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ హజ్రా, డి.శాంతమణి మాట్లాడారు. సమ్మె తమ హక్కని దీన్ని హరించే హక్కు ప్రభుత్వానికి లేదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరచూపాలని, లేకుంటే సిఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైన రాష్ట్ర బంద్ చేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండా సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కన్వీనర్ డి.భూలక్ష్మి అందజేశారు. నాయకులు బుజ్జి, సుజాత, వెంకటరమణ, కవిత, హసీనా, శోభారాణి, సుశీల ధనలక్ష్మి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

గురజాల ప్రాజెక్టు పరిధిలో 37వ నంబర్ ముగ్గు వేసి నిరసన తెలిపారు. సంతకాల సేకరణ చెపట్టారు. సిఐటియు నాయకులు టి.శ్రీనివాసరావు మాట్లాడారు. దేవకుమారి, ఉమామహేశ్వరి, సైదాబీ, శ్రీదేవి, నాగకుమారి, జ్యోతి, మల్లీశ్వరి, నారాయణమ్మ, భవాని, ప్రమీల పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిఐటియు నాయకులు బి.మహేష్ మాట్లాడుతూ సమ్మెలో ఉన్న అంగన్వాడీలను నోటీసుల పేరుతో బెదిరిచండం ప్రభుత్వానికి తగని పని అని అన్నారు. నోటీసులపై రాష్ట్ర నాయకత్వం కోర్టుకు వెళుతుందని చెప్పారు. సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించి కనీస వేతనం, గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిర, కె.పద్మావతి, శాంతలత, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మీ, రుక్మిణి, జయలక్ష్మీ, శివపార్వతి, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

అంగన్వాడీల పోరుకు వెల్లువెత్తిన మద్దతు

తాడికొండలో కోటి సంతకాల సేకరణను ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

తెనాలిలో మాట్లాడుతున్న ఎన్ భావన్నారాయణ

ప్రజాశక్తి-తాడికొండ : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. బుధవారం తాడికొండలోని పోలీస్ స్టేషన్ వద్ద అంగన్వాడీలు గత 37 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లోని పెద్దలు చెబుతున్నట్టుగా అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని, పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి తెలంగాణ కంటే వెయ్యి రూపాయల అదనంగా అంగన్వాడీలకు జీతాలు చెల్లిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చమని అడుగుతున్నారని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా అనేక రూపాలలో తమ నిరసనను వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదని, తప్పని పరిస్థితుల్లోనే సమ్మెకు పూనుకున్నామని తెలిపారు. చర్చలకు పిలిచి సమ్మెను విరమింప చేయాలని బెదిరింపులకు పాల్పడిన ప్రభుత్వ పెద్దలు దొంగల వలె అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి వారు సాధించింది ఏమిటి అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలలో అనేకమార్లు ధరలు పెరిగాయి తప్ప జీతాలు మాత్రం పెంచలేదన్నారు. ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. విధుల్లోకి చేరకపోతే తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని సిడిపిఓలు బెదిరిస్తున్నారని ఉద్యోగాల నుంచి తొలగించే హక్కు కలెక్టర్‌కే లేనప్పుడు సిడిపిఓలు ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీలకు అనేక సంఘాలు, యూనియన్లు ప్రజల మద్దతు ఉందని ఆయన అన్నారు. ఒక ఎమ్మెల్యేగా కూడా గెలవనటువంటి వ్యక్తి చర్చలకు పిలవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె విరమించేది లేదని అంగన్వాడీలు తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. అనంతరం కోటి సంతకాల కార్యక్రమంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో సిఐటియూ నాయకులు గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘం నాయకులు కనకాల పూర్ణచంద్రరావు చింతల భాస్కరరావు, సుబ్బాయమ్మ, రాజకుమారి, విజయలక్ష్మి, షేక్ బేగం, విజయ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-గుంటూరు : వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 37వ రోజుకు చేరుకుంది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. రాధాకష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఏ. అరుణ్ కుమార్, నగర కార్యదర్శి రావుల అంజిబాబు, సిఐటియు చేబ్రోలు మండల కార్యదర్శి హనుమంతరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎండీ అక్బర్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే భాష సంఘీభావం తెలియజేశారు. రాధాకష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగిస్తే అందరూ సమ్మె విరమించి, అంగన్వాడీ కేంద్రాలకు వెళతారని భావించిందని, కానీ ప్రభుత్వ అంచనాలు తలకిందులు అయ్యాయని అన్నారు. రెండు మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతుండగా జులైలో వేతనాలు పెంచుతామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో...? ఎవరు ఓడిపోతారో..? తెలియదు అన్నారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు భాష మాట్లాడుతూ సంవత్సరం పైగా పోరాడిన ఢిల్లీ రైతు పోరాట స్ఫూర్తితో అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

గుంటూరులో

గుంటూరులో మాట్లాడుతున్న రాధాకృష్ణమూర్తి

మంగళగిరిలో

దుగ్గిరాలలో

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్ని నిర్బంధాలు పెట్టిన సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, అంగన్వాడీ యూనియన్ నాయకులు హేమలత, వినీల, రుక్మిణి, భూలక్ష్మి, వీరమ్మ, ఆదిలక్ష్మి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. సమ్మె శిబిరాన్ని టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, విన్నకోట శ్రీనివాసరావు సందర్శించి మద్దతు తెలియజేశారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పదే పదే ప్రకటనలు గుప్పించే పాలకులు 37 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మె చేస్తుంటే పట్టే పట్టనట్లు వ్యవహరించడం దారుణమని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు అన్నారు. రాజధాని ప్రాంతం తుళ్లూరులో అంగన్వాడీ ల సమ్మె శిబిరం వద్ద మాట్లాడారు. మహిళల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి స్వర్ణలత, కరిమూన్,రజనీ పాల్గొన్నారు.

పెదకాకానిలో సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న నన్నపనేని శివాజీ

తాడేపల్లిలో

తుళ్లూరులో

ప్రజాశక్తి - దుగ్గిరాల : దుగ్గిరాల సమ్మె శిబిరంలో అంగన్వాడీలు కుర్చీలు తిరగవేసి తలపైన పెట్టుకుని నిరసన తెలిపారు. ఎన్నికల ముందు పాదయాత్రలో తెలంగాణ కన్నా ఎక్కువ జీతం ఇస్తామని విస్మరించారు. మాట తప్పారు. ఇప్పుడు మళ్లీ జూలై నెలలో పెంచుతామన్నారు. రాతపూర్వకంగా జీవో ఇవ్వండి. మేము వెంటనే విధుల్లో చేరుతామని, లేకుంటే సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీలు సరోజినీ, లక్ష్మీ, ప్రమీల, ధనలక్ష్మి , సునీత, రాధా, రిజ్వాన సామ్రాజ్యం, సరస్వతి, కమల కుమారి, నాయకులు జెట్టి బాలరాజు సిహెచ్ పోతురాజు, యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : చేబ్రోలులో సమ్మె శిబిరానికి టిడిపి చేబ్రోలు మండల నాయకులు మైలా రామరాజు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి రత్న మంజుల, నాయకులు సుధారాణి, సుమలత, రజిని ఉషారాణి తదితరులు నాయకత్వం వహించారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : మండల కేంద్రమైన పెదకాకానిలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్లు చేస్తున్న సమ్మె బుధవారం 37వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అంగన్వాడీలకు న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల ఎదురు విజయవాడ తెనాలి రహదారిపై నిర్వహిస్తున్న సమ్మెకు సిఐటియు, సిపిఎం నేతలు షేక్ హుస్సేన్ వలి, కొల్లిపర బాబు ప్రసాద్ తమ పూర్తి మద్దతును తెలిపారు. అంగన్వాడీలు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సిపిఎం జిల్లా కమిటి నాయకులు ఎన్ భావన్నారాయణ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు గత ఐదు వారాలుగా అంగన్వాడీల న్యాయమైన పోరాటానికి మద్దతుగా ప్రజల్లో ప్రచారం చేస్తూ తమ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీలు కూడా సమ్మె పరిష్కారానికి కృషి చేస్తున్న విషయం గుర్తు చేశారు. అంగన్వాడిల పోరాటం తప్పక విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ నాయకులు టి శివశంకర రావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎవిఎన్ కుమారి, పి పావని, కె రాధా కుమారి, కె మరియమ్మ, డి నీలవేణి, డి సుమతి, డి మరియమ్మ తదితరులు పాల్గున్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి తహాశీల్దార్ వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారానికి 37వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు లక్ష్మి, సుజాత, భవానీ, శ్రీదేవి, సరళ, తబిత, కిరణ్మయి, మాధురి, ఫాతిమ, మాణిక్యం, వరలక్ష్మి, శోభ పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అండగా ఉంటాం

ఏపీ యువత క్రీడల్లో రాణించేలా చర్యలు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జేకేసీ కళాశాల విద్యార్థిని, పేదింట క్రీడా కుసుమం చల్లా కల్పనను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. జాతీయస్థాయిలో సత్తా చాటి సౌత్‌వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరపున ఎంపికైన చల్లా కల్పనకు బుధవారం మంత్రి విడదల రజిని ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయస్థాయి టోర్నమెంట్లలో కల్పన రాష్ట్రం తరఫున త్రోబాల్ పోటీల్లో సత్తా చాటిందని చెప్పారు. రాష్ట్రానికి ఎన్నో విజయాలు అందించిన కల్పన జాతీయ జట్టుకు ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటే అవకాశాన్ని పొందిందని తెలిపారు. వచ్చే నెలలో దుబాయ్‌లో జరిగే సౌత్‌వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు కల్పన ఎంపికవడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. అంతర్జాతీయ వేదికకు వెళ్లి ఆడాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని, అందుకే తమవంతుగా ఆర్థిక సాయం అందించామని వెల్లడించారు. పేద కుటుంబం అయినా సరే విద్యార్థి కల్పన ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తున్నారని, ఇది అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులందరికీ అండగా ఉంటోందని చెప్పారు. ఎంతో మంది మన రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను వెలికితీసేందుకే, తమ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర లాంటి అతి పెద్ద కార్యక్రమాన్ని రాష్ట్ర చరిత్రలో తొలిసారి నిర్వహించిందని వెల్లడించారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసుకొస్తామని చెప్పారు.

బసవ తారక రామారావు సేవా ట్రస్ట్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నందమూరి బసవ తారక రామారావు సేవ ట్రస్ట్ కేలండర్‌ను సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మి నారాయణ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు,పల్నాడు జిల్లా అధికార ప్రతినిధులు పూజల వెంకట కోటయ్య, దివ్వెల శ్రీని వాసరావు, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, రాజుపాలెం మండల మాజీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మక్కపాటి రామచంద్రరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ బాషా జానీ బాబు, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు మన శారద, ప్రముఖ పారిశ్రామికవేత్త దరువూరి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు ఎల్.రవి, మనవ వెంకట్రావు, కట్ట రమేష్, ఏలియా,జరిగే శ్రీనివాసరావు, కొండలు, షేర్ అలీ, పట్టాభి రామయ్య, దీపక్ బాబు, శ్రీహరి, రామారావు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త జవంగుల రవికిరణ్‌ను సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీ నారాయణ బుధవారం పరామర్శించారు.ముప్పాళ్ల మం డలం మాదలలో మంగళవారం రాత్రి వైసిపి కార్యకర్తలు దాడిలో మాదలకు చెందిన రవికిరణ్ తీవ్రంగా గాయ పడ్డాడు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రవికిరణ్‌ను కన్నా పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. టిడిపి కార్యకర్తపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కన్నా వెంట ముప్పాళ్ల మండల అధ్యక్షులు బి.నాగేశ్వరావు, సత్తెనపల్లి మండల టిడిపి అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు ఉన్నారు.

తురకపాలెంలో దేవాలయ మహోత్సవం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని తురకపాలెంలోని పునీత అంతోని దేవాలయం మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీ నారాయణ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు నిర్వహించిన ముగ్గులు,ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు.

విద్యార్థినికి లాప్‌టాప్ వితరణ

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామానికి చెందిన నండూరి రజిని ఉన్నత చదువుల నిమిత్తం ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ లాప్‌టాప్ ను అం దించారు. కార్యక్రమంలో పల్లి కిరణ్ , కొండవీటి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి జరగాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

గ్రామాలలో అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని పెదకూరపాడు ఎండిఒ నరసింహారావు అన్నారు. బుధవారం పెదకూరపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పంచాయితి కార్యదర్శులకు, సర్పంచులకు, ఉప సర్పంచులకు, ఎంపిటిసిలకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామాభివృద్ధి ప్రణాళికపై శిక్షణా తరగతులు నిర్వహించారు. అభివృద్ధిపై యాక్షన్ ప్లాన్ కు మాత్రమే నిధులు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కేటాయించనున్నట్లు చెప్పారు. యాక్షన్ ప్లాన్ కి ఆచరణకి తేడా ఉంటే నిధులు కేటాయించారని తెలిపారు. ఎలా తయారు చేసుకోవాలి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈవోపీఆర్డి శ్రీనివాసరావు, కార్యాలయ ఏవో కిషోర్, డిజిటల్ అసిస్టెంట్ సౌజన్య, కంప్యూటర్ ఆపరేటర్ నరేంద్ర,సీనియర్ అసిస్టెంట్ మల్లేశ్వరి అవగాహన కల్పించారు.

టిడిపికు ఐటి ఉద్యోగస్తుల మద్దతు

ప్రజాశక్తి - వినుకొండ

జీవీ ఆంజనేయులును కలిసిన ఐటి ఉద్యోగులు

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును వినుకొండ, నూజెండ్ల మండలాలకు చెందిన 120 మంది ఐటి ఉద్యోగులు అయినవోలు గ్రామానికి చెందిన చెన్ను రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ పార వెంకట లక్ష్మయ్యతో కలసి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారు. పల్నాడు ప్రాంతానికి చెందిన లక్ష్మయ్యకు నరసరావుపేట పార్లమెంట్ టికెట్ వచ్చేలా కృషి చేయాలని కోరుతూ జివి ఆంజనేయులుకు ఐటి ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మయ్య మాట్లాడుతూ జగన్ పాలనలో పారిశుధ్య కార్మికులు మొదలుకొని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కష్టనష్టాలకు గురవుతున్నారని విమర్శించారు. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం ఏ విధంగా చేశారో ప్రజలకు వివరించి సాఫ్ట్ వేర్ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీకి రానున్న మూడు నెలల కాలంలో సహాయ సహకారాలు అందించాలని టిడిపి అధికారంలోకి వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తన ఎంపీ అభ్యర్థిత్వానికి సహకరిస్తానని హామీ ఇచ్చిన జీవీ ఆంజనేయులుకి కృతజ్ఞతలు తెలిపారు.

వినుకొండలో నిఘా పెంచండి

ప్రజాశక్తి - వినుకొండ

డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం చైతన్య పోరాట సమితి నాయకులు

పట్టణంలో కొన్ని నెలల నుండి ఇరు పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు, కార్యకర్తలు బాహాటంగా కయ్యానికి కాలు దువ్వుతున్నారని, అందుకు పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఉందని ముస్లిం చైతన్య పోరాట సమితి నాయకులు అన్నారు. తక్షణమే పట్టణంలో పరిసర ప్రాంతాల్లో నిఘా పెంచి సమస్యాత్మక ప్రాంతంలో ఐపిసి 30, సిఆర్‌పిసి 144,151 సెక్షన్లు అమలు పరచాలని రానున్న ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని,అమాయక ముస్లిం మైనార్టీ యువకులపై అక్రమ కేసులు పెట్టవద్దని కోరారు. పాలకులు, అధికారులు ఇరువర్గాల తో శాంతియుత కమిటీ ఏర్పాటు దిశగా రెవిన్యూ అధికారులు,పోలీసు అధికారులు సంయుక్తంగా బాధ్యత తో పర్యవేక్షణ చేయాలని వినుకొండ ముస్లిం చైతన్య పోరాట సమితి తరపున డిమాండ్ చేశారు. అనంతరం గాయపడిన బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బాజీద్ షేక్, కలాముద్దీన్, నబీ, వలివుల్లా, ఖాదర్ బాషా,సైదా వలి, న్యామతుల్లా, మస్తాన్ వలి, అంబేద్కర్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే మైనారిటీలపై దాడి

టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు

ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మైనారిటీలపై దాడులను ప్రోత్సహిస్తున్నారని నరసరావుపేట తెలుగుదేశం పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ మైనారిటీ నాయకులు మాట్లాడుతూ మంగళవారం టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామింఖాన్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్,అక్బర్ బాష లపై దాడిని ఖండించారు. ఒక సమస్య పై రాజీకి రెండు ముస్లిం వర్గాలను ఎమ్మెల్యే బోల్లా బ్రహ్మనాయుడు రాజీ పేరుతో పిలిపించి వైసిపి వర్గాన్ని ప్రోత్సహించి టెంట్ హౌస్ కర్రలతో దాడి చేయించారన్నారు. ఎమ్మెల్యే బొల్లా ముస్లిం యువకులను గంజాయికి బానిసలు చేసి వారితోనే ముస్లింల పై దాడి చేయించారని ఆరోపించారు.. తన ఓటమి తప్పదని ముస్లింలలో కలహాలను సృష్టించి ముస్లింలను రెండు వర్గాలుగా చీల్చడానికి పన్నిన కుట్రలో భాగమే ముస్లింల పై ఈ దాడి జరిగిందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సైదవాలి,నరసరావుపేట నియోజకవర్గ ముస్లిం మైనా రిటీ అధ్యక్షుడు షేక్ మాబు,పట్టణ యువత అధ్యక్షుడు షేక్ నాగుర్,పట్టణ వార్డ్ అధ్యక్షులు బాషా,రఫీ,జిల్లా మైనార్టీ సెల్ మీడియా కోఆర్డినేటర్ ఖలీల్ పాల్గొన్నారు.

జిపిడిపి శిక్షణ

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి ఎంపిపి కార్యా లయంలో గ్రామ పంచాయతిల డెవలప్మెంట్ ప్రోగ్రాం (జిపిడిపి) శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిపి మేకల హనుమంతరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ గంగాధర్ శ్రీనివాసన్, ఎఒ ప్రతాప్ పాల్గొన్నారు.

సింగయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సీనియర్ సభ్యులు సింగయ్య మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు దేరంగుల సింగయ్య (65) బుధవారం తెల్లవారుజామున మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 40 ఏళ్లుగా సిపి ఎంలో పని చేసిన సింగయ్య ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించేవారు. కార్మిక రంగంలో కృషి చేశారు. సింగయ్య తండ్రి నరసింహరావు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పని చేశారు. సింగయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలేసి నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, ఎన్.కాళి దాసు, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు, నాయకులు కె.రోశయ్య, పి.వెంక టేశ్వర్లు, ఎస్.లూథర్, ఎన్.తులశయ్య, ఎన్.విజయమ్మ ఉన్నారు.

ఎపిసిసి అధ్యక్షురాలుగా షర్మిల నియామకంపై హర్షం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిలను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులుగా గిడుగు రుద్రరాజును నియమించడంపై చిలకలూరిపేట నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, ప్రముఖ నాయకులు,నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం పాదయాత్ర చేసి ఒక నిబ్బద్ధతతో కష్టపడ్డారని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడా నికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాహుల్‌ని ప్రధానమంత్రిని చేయ డం కోసం షర్మిల కూడా తన వంతు కృషి చేసేందుకు ముందుకు రావడం, నేడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకోవడం సంతోష కరమన్నారు.

దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పట్టణాన్ని సర్వమత శాంతియుత సమ్మేళనా నగరంగా తీర్చిదిద్దుదామని, కక్షలు కార్పణ్యాలు లేని శాంతి యుత పట్టణంగా, మతాలకతీతంగా అందరూ ఐక్యమత్యంతో శాంతియుతంగా జీవించుటకు ప్రజలందరూ సహకరించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా అన్నారు. పట్టణం లోని జయతి హాస్పిటల్ లో కనుమ రోజున జరిగిన గొడవలో తలకు గాయాలైన టిడిపి నాయకులు చెరుకుంపాలెం షమీంఖాన్, షేక్ అక్బర్ బాషాను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో కనుమ రోజున జరిగిన సంఘటనలు దురదృష్టకరమని, దాడులు చేసి బాధితుల తలలు పగలగొట్టిన వారిని పోలీసు వారు వెంటనే అరెస్టు చేసి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

గుంటూరు

ప్రజాశక్తి 7

గుంటూరు జిల్లా
గురువారం 18 జనవరి 2024

ప్రజాధనం దోచుకునేందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం

ప్రజాశక్తి - తుళ్లూరు :ప్రజాధనం దోచుకునేందుకే ప్రభుత్వం విజయ వాడలో 125 అడుగుల బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. అమరావతి రాజధానిలో బిఆర్ అంబేద్కర్ స్మృతి వనాన్ని వైసిపి ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి నేలపాడు లోని స్మతి వనాన్ని ఆనందబాబు, మరో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య బుధవారం పరిశీలిం చారు. సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ అమరావతిని నాశనం చేసినట్లే రాజ ధానిలోని స్మృతి వనాన్ని అభివృద్ధి చేయకుండా విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నెలకొల్పడం రాజకీయ లబ్ది కేసమే నన్నారు. రాజధానిలో స్మతి వనం ఏర్పాటు కోసం టిడిపి ప్రభుత్వం 20ఎకరాలు కేటాయించిందని, రూ 36 కోట్ల మేర అభివృద్ధి పనులు చేశారని, మొత్తం నిర్మాణానికి రూ.137 కోట్లు వ్యయం అవుతుందని టిడిపి ప్రభుత్వం అంచనా వేసిందని తెలిపారు. హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేసీఆర్ ప్రభుత్వం రూ 150 కోట్లు వ్యయం చేయగా, వైసిపి ప్రభుత్వం రూ .404 కోట్లుగా చెబుతోందని, విగ్రహం పేరుతో ప్రజల సొమ్ము దోచుకున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతీరోజూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూనే ఉందన్నారు. జగన్ మోహన్‌కి దళితులపై ప్రేమ లేదని, అంబేద్కర్ విదేశీ విద్య పేరును జగన్ విదేశీ విద్యగా మార్చారని మండిపడ్డారు. విగ్రహం ప్రారంభ కార్యక్రమ వివరాలు విజయసాయి రెడ్డి చెబుతుంటే సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి మాట్లాడకుండా ఉత్సవ విగ్రహంలా నిలుచోవడం సిగ్గు చేటన్నారు. స్మృతి వనంతో పాటు జగ్జీవన్ రామ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా వైసిపి ప్రభుత్వం గాలి కొదిలేసిందని చెప్పారు. వర్ల రామయ్య మాట్లాడుతూ టిడిపి హయాంలో 10 ఎకరాలలో రూ .55 కోట్లు వ్యయంతో నిర్మించ తలపెట్టిన జగ్జీవన్ రాం విగ్రహాన్ని వైసిపి ప్రభుత్వం ఎందుకు నిర్మించ లేదని నిలదీశారు. విజయవాడలో ఒక సామాజిక వర్గం పై కక్షతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి మాణిక్యరావు, పులి చిన్నా, బెజ్జం రామకృష్ణారావు, జయపాల్ పాల్గొన్నారు.

నేలపాడులో అంబేద్కర్ స్మృతి వనంను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

సమిష్టి కృషితో మండలాభివృద్ధి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రతి అంశాన్ని తెలుసుకొని గ్రామాభివృద్ధికి కృషిచేసి తద్వారా మండలాభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ డి సంతోష రూప వాణి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామ సమస్యలు వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని సచివాలయ సిబ్బందిని కోరారు. జడ్పిటిసి మేకతోటి అరుణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సంబంధించిన శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో యార్డు చైర్మన్ షేక్ బాజీ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటీసీలు, కార్యదర్శులు మరియు ఎంపీడీవో డి వీరయ్య ఎంఈఓ కే శ్రీనివాసరావు డాక్టర్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మేడికొండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆర్థిక సంవత్సర ప్రణాళిక అమలు, తీరుతెన్నులు గురించి రెండు రోజుల శిక్షణా తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ అధ్యక్షురాలు మన్నవ స్వప్న మాట్లాడుతూ జీపీడీపీ ప్రణాళిక వేసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.అందరూ కలసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. జడ్పిటిసి కందుల సిద్దయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం కావాలంటే అభివృద్ధి ప్రణాళికలు ఎంతో అవసరమన్నారు. తెలియజేశారు. ఎంపీడీవో కుంచం ప్రభాకర్ రావు మాట్లాడుతూ రెండు రోజులు ట్రైనింగ్ క్లాసుల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామ సర్పంచులు, ఫంక్షనరీస్ అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టిడిపి సమావేశంలో ఉద్రిక్తత

ప్రజాశక్తి తెనాలి

టిడిపి నియోజకవర్గ సమావేశంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక ఎన్విఆర్ కన్వెన్షన్ లో టిడిపి నియోజకవర్గస్థాయి సమావేశం బుధవారం జరిగింది. టిడిపి, జనసేన పొత్తులో భాగంగా తెనాలి టికెట్ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కెటాయించాలంటూ ఏర్పాటుచేసిన సమావేశంలో కార్యకర్తలు ఆవేశపూరితంగా వ్యవహరించారు. ముఖ్య వక్తల ప్రసంగం ముగిసిన తరువాత, కార్యకర్తలు మనోభావాలను వ్యక్తం చేస్తున్న తరుణంలో వేదిక పైకి పరుగున వచ్చిన ఓ కార్యకర్త ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. వెంటనే స్పందించిన నాయకులు ఎం.విజయకుమార్, గిరి గణేష్ అతని నుంచి బాటిల్ లాక్కొని సముదాయించారు. ఇలాంటి పరిణామాలు పార్టీకి చెడ్డ పేరు తెస్తాయని, సంయమనం పాటించాలంటూ నాయకులు సర్ది చెప్పారు. హఠాత్పరిణామంతో ఒక్కసారిగా ఆందోళన గురైన నాయకులు, కార్యకర్తలు ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో ఊపిరించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి ఏఈఓల వారిగా కేంద్రాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. ఓటర్ల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజల నుండి 2023 డిశంబర్ 9 నాటికి అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించామని, తుది జాబితా ఈ నెల 22న కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఏఈఆర్‌ఓలు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ, డిప్యూటీ తహసిల్దార్ బి.భాస్కర్, టిడిపి నుండి ఓంకార్, వైసిపి నుండి డి.జానిబాష, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కర్రావు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి డి.బాలాస్వామి, సిపిఎం నుండి షేక్ ఖాసిం షాహెద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

నవ్వించడమే ఆరోగ్య రహస్యం

ప్రజాశక్తి- గుంటూరు

నవ్వటం, నవ్వించడమే ఆరోగ్యానికి అసలైన చిట్కా అని ప్రముఖ వైద్యుడు డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ వి.వి.రామ్ కుమార్ అన్నారు స్థానిక అరండల్ పేటలోని అవగాహన కార్యాలయంలో బుధవారం పరమౌషదం అన్న అంశంపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సభలో ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణుడు డాక్టర్ వి.వి.రామ్ కుమార్ మాట్లాడుతూ కామెడీ పుస్తకాలు, హాస్య సినిమాలు చూస్తే ప్రశాంతమైన ఆనందమ యమైన మానసిక స్థితి ఏర్పడుతుందన్నారు. హాస్యం 'యాంటీబయోటిక్'గా పనిచేస్తుందని ఒత్తిడి సమయం లో మనిషిలో నవ్వు సంయోగ శక్తిని పెంచుతుందని ఒకే అనుభూతిని పదిమందికి పంచడంలో తోడ్పడుతుందని అన్నారు.కడుపారా నవ్వితే కడివెడు ఆనందం చేకూర్చి బాధలను తొలగించడానికి ఉపయోగపడే గొప్ప మంత్రంగా ఉపయోగపడుతూ ఉద్రిక్తలను కలిగించే హార్మోన్ల స్థాయిని గణనీయంగా తగ్గిస్తుందన్నారు.

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ హాస్య నాటికలు చూస్తూ,నవ్వుతూ ఆహారం తీసుకునే వారికి బ్లడ్ ప్రెషర్ లు బాగా తగ్గిపోతాయని ఒక పరిశోధనలో వెల్లడైందన్నారు. ప్రముఖ సినీ రచయితలు ముళ్ళపూడి బాపుల రచనలు తెలుగువారికి ఎంతో ఊరట ను ఇచ్చాయని ప్రముఖ సినీ దర్శకుడు జంధ్యాల తన హాస్య సినిమాలతో తెలుగువారందరికీ ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చాడన్నారు. సభలో సీనియర్ వైద్యులు డాక్టర్ సేవా కుమార్, సంస్కృత పండితులు సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడారు.

చినరావూరు సచివాలయంలో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-తెనాలి :స్థానిక చినరావూరు సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె హెలెన్ నిర్మల, డాక్టర్ దివి కిషోర్ కుమార్, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ వి.లిఖిత, డాక్టర్ టి.వినీల్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. జనరల్ ఓపి97 మంది, గైనకాలజి ఓపి 13, జనరల్ మెడిసిన్లో 58, ఆఫ్తోమెట్రీషియన్ ఓపి 38 నమోదైనట్లు బందం తెలిపింది. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొర్రా యశోద, ఎఎంఒ సిహెచ్ ప్రభాకర రెడ్డి, వైద్య సిబ్బంది ఎ బాల చంద్రమౌళి, ఎస్ ఉమాకాంత్, వి పున్నారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యంలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి - మంగళగిరి :మంగళగిరి వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో స్థానిక గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సాధారణ వ్యాధులతోపాటు ఆర్థోపెటిక్, నేత్ర, స్త్రీల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్ఆర్సిపీ నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి సందర్శించారు. అనంతరం రోగులకు కళ్ళజోళ్ళు, మందులు, పలువురికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు.

షర్మిల రాకతో నూతనోత్సాహం

ప్రజాశక్తి - తుళ్లూరు

వైఎస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి చిలకా విజయ్ కుమార్ అన్నారు. రాజధాని ప్రాంతం తుళ్లూరులో కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని సురేష్ ఇంటి వద్ద బుధవారం విలేకరుల సమావేశం జరిగింది. విజయ్ కుమార్ మాట్లాడుతూ షర్మిల త్వరలో అమరావతి రాజధానిలో పర్యటిస్తారని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతర పరిణామాల నేపథ్యంలో పార్టీని వీడిన వారిని కలుస్తామని, పార్టీ లోకి వారిని తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వివిధ గ్రామాలకు చెందిన వారు షర్మిల సమక్షంలో పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. మండల అధ్యక్షులు బొర్రా రవిచంద్ర, జిల్లా కార్యదర్శి వెలగలేటి కోటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు పువ్వాడ సాంబశివరావు, తాడికొండ మండల అధ్యక్షులు షేక్ లియాఖత్ అలీ, అడుసుమల్లి శ్రీనివాస్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

ఏపీ పీసీసీ అధ్యక్షులుగా ఎం షర్మిల కాంగ్రెస్ అధిష్టానం నియమించడం పట్ల మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం, పట్టణ అధ్యక్షులు కే జీవన్ సాగర్, ఆర్ హనుమంతరావు, చిలక కార్తీక్, ఈ శివాజీ, కే నాగరాజు, ఏ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో చేనేత సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి మంగళగిరి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర పదమూడో మహాసభను మంగళగిరి నగరంలోని మార్కండేయ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు తెలిపారు. మంగళగిరి నగరంలోని వేములపల్లి శ్రీకష్ణ భవన్ లోని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర 13వ మహాసభ వివరాలు బుధవారం మీడియాకు తెలిపారు. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు జొన్నాదుల వరప్రసాద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మహాసభలో చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించే విధంగా చేనేతలందరూ ఏకమై చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సభకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి కె వియన్నారావు, చేనేత నిపుణులు ప్రొఫెసర్ డి నరసింహారెడ్డి, సామాజిక హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు, జై వి సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న గంజి చిరంజీవి

రేపు విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

యార్డులో వైసిపి ఆత్మీయ సమావేశంలో గంజి చిరంజీవి

ప్రజాశక్తి దుగ్గిరాల

మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పై స్థాయి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విజయ్ సాయి రెడ్డిని నియోజకవర్గానికి కేటాయించాలని అప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో బుధవారం వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నందున మండలంలోని అన్ని గ్రామాల ప్రజల వద్దకు వెళ్లే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. 19న విజయవాడలో ముఖ్యమంత్రిచే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తరలి రావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు యార్డ్ చైర్మన్ ఎంపీపీ డి సంతోష రూప వాడి దుగ్గిరాల సర్పంచ్ కషిబాయి వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిఎంసి సిఎంఒహెచ్‌గా డాక్టర్ ఆషా

ప్రజాశక్తి- గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ నూతన సిఎంఓహెచ్ గా డాక్టర్ డి ఆషా బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా, నూజివీడు డిప్యూటీ డిఎంహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ ఆషాను గుంటూరు సీఎం ఓహెచ్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. బుధవారం నగర కమిషనర్ కీర్తి చేకూరిని డాక్టర్ ఆషా కమిషనర్ చాంభర్‌లో కలిసి జాయినింగ్ ఆర్డర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుధ్యం అందించడంలో ప్రజారోగ్య విభాగం మరింత భాధ్యతగా పని చేసేలా కృషి చేయాలని సూచించారు.

జిఎంసికి కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి- గుంటూరు

కమిషనర్‌ను అభినందిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

స్వచ్ఛ సర్వేక్షణ్ -2023లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో జిఎంసి అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం నగర కమిషనర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరపాలక సంస్థ 2023 ఏడాదికి ఫాస్ట్ మూవింగ్ (వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వచ్ఛ నగరాల్లో) సిటిల్లో లక్ష జనభా పైన నగరాల్లో జాతీయ స్థాయిలో 5 స్టార్ రేటింగ్స్ తో 2వ ర్యాంక్, స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో 17వ ర్యాంక్ ను సాధించడం అభినందనీయమన్నారు. గతంలో 108 ర్యాంక్ లో ఉన్న నగరం ఈ ఏడాది రాష్ట్రంలో వైజాగ్, విజయవాడ, తిరుపతి నగరాలకు దీటుగా 17వ స్థానం సాధించడంలో మేయర్, కమిషనర్ ల మార్గదర్శనంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజారోగ్య కార్మికుల సమిష్టి కృషి ప్రధానమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

22 నాటికి ఓటర్ల తుది జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి -గుంటూరు : ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్ 2024 జనవరి 9 నాటికి అందిన అన్ని క్లైయిమ్స్ లను జనవరి 12వ తేదీ నాటికి సక్రమంగా పరిష్కరించి, వాటిని ఆన్లైన్ లో అప్లోడ్ చేసి జనవరి 22 నాటికి తుది జాబితా ప్రచురణకు సిద్ధం చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున తాతా సేవా కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ తరుపున చిరతనగండ్ల వాసు , బిజెపి తరుపున రాచుమల్లు భాస్కర రావు , కాంగ్రెస్ తరుపున బిళ్ళా సునీల్ , టిడిపి తరుపున కంచర్ల శివరామయ్య , వైసిపి తరుపున అత్తోట జోసఫ్ కుమార్ (రాష్ట్ర సెక్రటరీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2024 లో భాగంగా ఓటర్ల జాబితాలోని జంక్ క్యారక్టర్లు పూర్తిగా తొలగించటం జరిగిందని, పది మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న ఇళ్ళను పరిశీలించి చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో పీడబ్ల్యూడీ ఓటర్లును మార్కింగ్ చేయటం జరిగిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లాలో తప్పులకు అవకాశం లేని ఓటర్ల జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యం, అధికారులు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకున్నారన్నారు.సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, తహశీల్దారు శ్రీకాంత్, డిప్యూటీ కమిషనరు బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగిసిన సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలో పొనుగుపాడు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు ఆటల పోటీలు నిర్వహించారు. దాదాపు 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని నిర్వాహకులు షేక్ మస్తాన్ వలి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో విజేతలకు పలు బహుమతులు అందజేశారు. గత 40 సంవత్సరాలుగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

చిన్నారులు టివి, మొబైల్ వాడకం తగ్గించాలి

మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

పల్నాడుకు మణిహారం కె-రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ : ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జీవితంలో అందరికి సమయపాలన, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం అవసరమని ఆ తత్వమే ప్రతి ఒక్కరిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, మాజీ ఉప రాష్ట్ర పతి ముప్పవరపు వెంకయ్యానాయుడు అన్నారు. బుధవారం నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కోమటినేని నాసరయ్య, కనుమూరి బాజీ చౌదరి, నలబోతు వెంకటరావు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ విద్యా సంస్థలు వ్యాపార ధోరణి వీడాలని, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. పిల్లలకు ఆట, పాటలతో పాటు శారీక శ్రమ అవసరమని ప్రకృతితో పాటు సాన్నిహిత్యం అలవాటు చేయాలన్నారు. సెంట్రల్ సిలబస్ తో కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యాయన్ని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు టి.వి, మొబైల్ వినియోగాన్ని అవసరం మేరకు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మాజీ సి.జె వంటి ఎందరో ప్రముఖులు మాతృ భాషలో చదివిన వారే అని తెలిపారు. పాశ్చాత్య వ్యామోహం, జంక్ ఫుడ్ మంచివి కాదన్నారు. ఏ ప్రభుత్వాలు అయినా విద్య, వైద్య సేవలు మాత్రమే ఉచితంగా అందజేయాలని ఇంకేమి ఇవ్వరాదన్నారు. భారతదేశం వ్యవసాయ సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెంది త్వరలో ప్రపంచంలో మొదటి స్థానానికి చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం స్కూల్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపి లావు శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేటకు మణిహారం కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ అని కొనియాడారు. అవసరమైన సిబ్బందిని స్థానికంగా ఉన్న వారికి అవకాశం ఇవ్వాలని, అర్హత ఉన్న వారికి విజ్ఞాన్ విద్యా సంస్థల ద్వారా ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. సువిశాల విస్తీర్ణంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. నాణ్యమైన విద్యను అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి టీడీపీ సత్తెనపల్లి నియోజకవర్గ బాధ్యులు కన్నా లక్ష్మీనారాయణ, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ,నరసరావుపేట నియోజకవర్గ టిడిపి బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బనగాన పల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రసాయన ఎరువులు వెదజల్లెందుకు ఉపయోగపడే అత్యాధునిక డ్రోన్‌ను పరిశీలిస్తున్న సాల్మాన్ తదితరులు

కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికి అందించడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వ ఆర్ధిక శాఖ జాయింట్ సెక్రటరీ సాల్మాన్ ఆరోక్య రాజ్ తెలిపారు. బుధవారం కాకుమాను మండలం కొమ్మూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పౌర సరఫరాల శాఖ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన , ఆరోగ్య శాఖ ఆయుష్మాన్ భారత్ , మై భారత్ వాలంటీర్ ఎన్రోల్మెంట్ ఆధార్ క్యాంప్ , వ్యవసాయ శాఖ భూసార్ పరీక్షలు, ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. పంట పొలాల్లో రసాయన ఎరువులు వెదజల్లెందుకు ఉపయోగపడే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనను తిలకించారు. సభలో అందరితో సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సభలో మేరీ కహానీ మేరీ జుబాని లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులు మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అఫ్ఫైర్స్ జాయింట్ సెక్రెటరీ సాల్మాన్ ఆరోక్య రాజ్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అందిస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం జనవరి 26 వ తేది వరకు జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం, పథకాల ద్వారా లబ్దిపొందిన వారి అనుభవాలను పంచుకొని మరింత మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ఈ సంకల్ప్ యాత్ర సమయంలో సేకరించిన వివరాల ప్రకారం అర్హులైన లబ్దిదారుల నమోదు చేపట్టి లబ్దిని చేకూర్చడం జరుగుతుందన్నారు. సర్పంచ్ గేరా జ్యోతి , ఎస్ హెచ్ జీ సభ్యురాలు మూకీరి జాన్సీరాణి , ప్రోగ్రసీవ్ ఫార్మర్ ముజావర్ షేక్ లతీఫ్ అలీ , నేచురల్ ఫార్మింగ్ క్రింద బి. యోనా బాబు లను సత్కరించి రివార్డులు ప్రధానం చేశారు. తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , జెడ్పీ సిఈఓ మోహన్ రావు, మండల పరిషత్ అధ్యక్షులు రామినేని శ్రీనివాశ రావు, జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం తదితరులు పాల్గొన్నారు.

విశ్వమానవుడు అంబేద్కర్

రేపు విగ్రహావిష్కరణకు తరలిరావాలని పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :అంబేద్కర్ అంటే ఒక ప్రాంతానికో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిమితమైన వ్యక్తి కాదని, విశ్వమానవుడు అంబేద్కర్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. చంద్రమౌళినగర్‌లోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 19న విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయంతం చేసుకునే నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విజయవాడలో జగనన్న ప్రభుత్వం నిర్మించింది కేవలం ఒక విగ్రహాన్ని కాదని.. బడుగు, బలహీనవర్గాల కలలను సాకారం చేసే ఒక గొప్ప కట్టడాన్ని అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతివనం ఒక విప్లవమై నిలుస్తుందని తెలిపారు. వైసిపి కార్యకర్తలు, బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా వెల్లువలా శుక్రవారం విజయవాడకు తరలి వెళ్లాలన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కొనసాగింపే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు నడుస్తోందని తెలిపారు. 19న జరిగే కార్యక్రమానికి కార్యకర్తలందరితో తాము కలిసి వస్తామని పేర్కొన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాల రాజనారాయణ, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు ప్రసంగించారు.

మెడల్స్‌పొందిన నర్సింగ్ సిబ్బందితో సూపరింటెండెంట్ కిరణ్ కుమార్

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :సమ సమాజ స్థాపన కోసం బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.బుధవారం సామజిక సమాజ సంకల్పం కార్యక్రమంలో భాగంగా హిందూ కళాశాల ఫార్మాసి, నర్సింగ్ విద్యార్థినులకు వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి డాక్టర్ కిరణ్ కుమార్ బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ అంబేద్కర్ భావ జాలాన్ని ప్రజలందరు అలవర్చుకోవాలన్నారు. ఈ నెల 9 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు పోటీలు నిర్వహించమని ఆయన చెప్పారు. తొలిరోజు సంతకాల సేకరణ, మరుసటి రోజు వకత్వ పోటీలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ పాల్గొన్నారు.